క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో నేడు(మంగళవారం) సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు ఎంపీపీ మల్హల్‌రావు అధ్యక్షత నిర్వహించే సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు

మహదేవపూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కీడా పాఠ శాలలో విద్యార్థులకు నేడు (మంగళవారం) ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ దేవ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వ ర్యంలో క్రీడా పాఠశాలలో ప్రవేశానికి మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు నాలుగోవ తరగతి చదువుతున్న 8–9 సంవత్సరాల విద్యార్థులు, ఐదో తరగతి చదువుతున్న 9–10 సంవత్సరాల విద్యార్థులు అర్హులన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు స్టడి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కులంసర్టిఫికెట్‌తో పాటు 3,4 తరగతుల మార్కుల జాబితాతో రావాలన్నారు. వివ రాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశో క్‌ను సంప్రదించాలని తెలిపారు.

పూర్తికాని రోడ్డు నిర్మాణ పనులు




ఏటూరునాగారం: చిన్నబోయినపల్లి నుంచి కొండాయి వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు పను లు అసంపూర్తిగా చేశారని దీంతో ఇబ్బందులు పడుతున్నామని కొండాయి, మల్యాల గ్రామాల ప్రజలు, సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. చిన్నబోయిన పల్లి నుంచి కొండాయి వరకు ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా రూ.15 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయగా కాంట్రాక్టర్ పనులు దక్కించుకుని రెం డు సంవత్సరాల నుంచి పనులు సరిగా చేయ కుండా ఎక్కడి పనులు అక్కడే నిలిపివేశారని తెలిపారు. కల్వర్టుల కోసం రోడ్డు మొత్తం తవ్వి నిర్లక్ష్యంగా వదిలేయడంతో వర్షం పడడం వల్ల మొత్తం కురుకుపోతుందన్నారు. డైవర్షన్ రోడ్లు సైతం వర్షాలకు తెగే విధంగా ఉన్నాయి. అవి తె గితే షాపెల్లి, దొడ్ల, మల్యాల, కొండాయి, ఐలాపురం గ్రామాలకు రవాణా పూర్తిగా స్తంభి స్తుందని వాపోయారు. గిరిజన గ్రామాలపై రోడ్లపై అధికారులు, కాంట్రాక్టర్ కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్ట ర్, ఐటీడీఏ పీఓ స్పందించి రోడ్డు పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అన్వర్, పాయం బాబు, నాగరాజు, గోవర్ధన్, నాగయ్య, కమలతో పాటు పాల్గొన్నారు.

ప్రశంస పత్రం అందజేత



వాజేడు: వాజేడుకు చెందిన ఆక్వా రైతు దత్తుడు బాబు జిల్లా ఉత్తమ రైతుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు. నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే సంద ర్భంగా హైదరాబాద్‌లోని హరిత బ్లాగ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం లో మత్స్య శాఖ కమిషనర్ బొక్కా నాయక్, ఎమ్మెల్సీ రాజేందర్ చైర్మన్ బండ్ల ప్రకాశ్ చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రాన్ని అందుకు న్నారు. చేపలు, రొయ్యల పెంపకంలో వశిష్ట ఆక్వా వారు జిల్లాలో ఉత్తమంగా నిలిచినం దుకు గాను సన్మానం చేసి ప్రశంస పత్రం అం దించినట్లు బాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



వాజేడు: రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని చెరుకూరు, ధర్మవరం గ్రామాల మధ్యన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏటూరునాగారం మండలం రామ న్నగూడెం గ్రామానికి చెందిన కాగా పాషా, పేరూరుకు చెందిన సతీష్, ధర్మరాజు శ్రీనివాస రావు రెండు ద్విచక్రవాహనాలపై ఎదురెదురు గా వచ్చి చెరుకూరు, ధర్మవరం గ్రామాల మధ్య ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎస్సై రుద్రారపు హరీష్ సంఘ టన స్థలానికి చేరుకుని గాయపడిన వారికి చికిత్స నిమిత్తం ఏటూరునాగారం సివిల్ ఆస్ప త్రి తరలించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



టేకుమట్ల: సమ్మెకు మద్దతు తెలుపుతున్న సత్యనారాయణరావు

టేకుమట్ల: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం టేకుమట్ల, రేగొండ మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాల ఆవరణల్లో సమ్మె చేస్తున్న సిబ్బందిని కలిసి వారికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పం చాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె సోమవారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పం చాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బైరగోని కుమారస్వామి మాట్లాడుతూ.. పం చాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, సిబ్బం ది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటు కేటాయించాల న్నారు. జీఓ 51ను సవరించి మల్టీవర్కర్స్ విధా నాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు క్యాతరాజు రాజ య్య, అబ్బు, మ్యాదరి రమేష్, జగన్నాథం, శ్రీరాం కృష్ణయ్య, చేలిక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు



మల్హర్: సమ్మెకు మద్దతు తెలుపుతున్న రమేష్



మొగుళ్లపల్లి: సమ్మె చేస్తున్న సిబ్బంది

మల్హర్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఐదు రోజులుగా పంచాయతీ కార్మికులు మండలంలో చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ సోమ వారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు పీఆర్‌సీలో ఉన్న విధంగా రూ.19,500 పెంచాల న్నారు. 51 జీఓను రద్దు చేసి 60 జీఓని వెంటనే అమలు చేయాలని, ప్రమాద బీమా రూ.10లక్షలు చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, కారోబార్ సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, గౌరవ అధ్య క్షుడు అజ్మత్ అలీ, సీపీఐ మండల కార్యాదర్శి కుమారస్వామి, రవీందర్, రామస్వామి తదితరు లు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలో పని చేస్తున్న గ్రామ పం చాయతీ సిబ్బంది కార్మికుల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్‌రెడ్డికి సోమ వారం జీపీ సిబ్బంది మండల అధ్యక్ష, కార్యదర్శు లు మ్యాదరి రాజేందర్, జిల్లెల కుమార్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో విన తిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



సమ్మె చేస్తున్న కార్మికులు

మహదేవపూర్: మండల కేంద్రంలో ఎంఆర్సీ కార్యా లయం వద్ద సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు టోకెన్ సమ్మె నిర్వహించారు. రాష్ట్ర ప్రభు త్వం తమ సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని, వెంటనే తమ డిమాండ్లను నెరవే ర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యా హ్న కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కుమ్మరి పద్మ, మండల అధ్యక్షురాలు శారద, సమ్మక్క, వెం కటమ్మ, పార్వతి, సుమలత, మల్లమ్మ, కమలమ్మ, బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు తొత్తుగా పోలీస్ ఉన్నతాధికారి



మాట్లాడుతున్న గూట్ల తిరుపతి

చిట్యాల: బీఆర్‌ఎస్ పార్టీకి తొత్తుగా మండల పోలీస్ ఉన్నతాధికారి వ్యవహరిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పార్టీ జిల్లా నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో 50 మంది చేరినట్లు తెలిపారు. ఈ విషయంలో మండల పోలీస్ ఉన్న తాధికారి హస్తం ఉన్నట్లు వారు ఆరోపించారు. కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ పార్టీలోకి చేర్చుకుంటున్నారని అన్నారు. రెండు సంవత్సరాలు ఇక్కడే ఉంటానని బీఆర్‌ఎస్ పార్టీకి సహకరించాలని కాంగ్రెస్ నాయకులను బెదిరిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతోనే ఈతతంగం జరుగుతుందని అన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికార వర్గాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి గడ్డం కొమురయ్య, ఎంపీటీసీ దబ్బెట అనిల్, నాయకులు బుర్ర శ్రీనివాస్, గుండెపురెడ్డి రవీందర్ రెడ్డి, నాగరాజు, రాజయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై రమేష్

చిట్యాల: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్సై జంగిలి రమేష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చల్లగరిగ గ్రామ శివారులో వాహ నాలను తనిఖీ చేపట్టారు. ఇద్దరు వ్యక్తులు మద్యం తాగి వాహనం నడుపుతుండగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వాహనదారు లు ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా రోడ్డుపై తిరుగరాదన్నారు. పత్రాలు సరిగా లేని 11 వాహ నాలపై జరిమానా విధించారు. పోలీస్ సిబ్బంది లాల్‌సింగ్, నవీన్ తదితరులు ఉన్నారు.

ఆదివాసీల హక్కులను పరిరక్షించాలి

ఏటూరునాగారం: ఆదివాసీల హక్కులను పరిరక్షిం చాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా తుడుం దెబ్బ ఇన్‌చార్జ్ ఎట్టి ప్రకాశ్ అన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులకు ఇంటి స్థలాలు ఇవ్వాల న్నారు. ఈ కార్యక్రమంలో తల్లడి విజయ, వాసం భవాని, సోయం రత్నం, కుడుముల సమ్మక్క, నిరోష, సోయం లక్ష్మి, వాసం ప్రియాంక తదితరు లు పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న పోరిక గోవింద్ నాయక్

ములుగు: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చు కోవాలని గ్రంథాలయ సంస్థ ములుగు జిల్లా చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ సూచించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా సమగ్రశిక్ష క్వాలిటీ కంట్రోల్ కో ఆర్డినేటర్ సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పుస్తక పఠన కార్యక్రమానికి గోవింద్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ చొరవ తో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో గ్రంథాలయాలను విస్తరించి పుస్తకాలను అందుబాటులోకి తీసుకొస్తు న్నామని అన్నారు. విద్యార్థులతో పాటు పోటీ పరీక్ష లకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులకు ఇది గొప్ప అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎంలు ఆదిరెడ్డి, ప్రమీల, సతీష్‌తో పాటు తదితరు లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

ములుగు రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్య దర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. జిల్లాలోని అంగన్‌వాడీలు జంగాలపల్లి క్రాస్ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించి ధర్నాకు దిగారు. అనంతరం అదనపు కలెక్టర్ వైవీ.గణేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ ఆలిం డియా డిమాండ్స్ డే సందర్భంగా కార్యక్రమం చేప ట్టినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్, నర్సింహ చారి, మహేష్, రవి, యూనియన్ అధ్యక్ష కార్యదు ర్శులు సరోజన, సమ్మక్క, రుద్రమదేవి, పద్మరాణి, జమున, ప్రేమకుమారి, వెంకటరమణ ఉన్నారు.

పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత



వాహనాన్ని చూపుతున్న పోలీసులు

ఎస్‌ఎస్ తాడ్వాయి: పశువులను అక్రమంగా తర లిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకటేశ్వరరావు కథనం ప్రకారం.. సోమ వారం మండల కేంద్రంలోని వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహన డ్రైవర్ పోలీసులను చూసి అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్తుండగా అనుమానం తో వెంబడించి పట్టుకొని తనిఖీ చేయగా, పశువు లను అక్రమంగా తరలిస్తున్న విషయం బయటప డిందన్నారు. దీంతో వాహనంతో పాటు 94 పశువు లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహ బూబ్‌నగర్‌కు చెందిన డ్రైవర్ గడ్డిపావలా అర్జున్, హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్ ఎండీ అంజద్‌లను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న పశువులను రాంపూర్, మేడారం రోడ్డులోని గోషాలకు పంపించినట్లు తెలిపారు.

స్థలాన్ని కేటాయించాలి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్య క్షుడు చందుపట్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సం ఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కా ర్యాయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పం దించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సంఘం త రఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భూపాలపల్లి పట్టణ రెడ్డి సంఘం జిల్లా అధ్య క్షుడు బైరెడ్డి లక్ష్మారెడ్డి, సంఘం నాయకులు మామిడాల రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోలి దామోదర్ రెడ్డి, గూడూరు నరేందర్‌రెడ్డి, పాడి మహేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కోరంల నారాయ ణరెడ్డి, జెపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డితో పాటు తదిత రులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సహదేవ్

మొగుళ్లపల్లి: రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపంలో నేడు(మంగళవారం) నిర్వహించే ధూప దీప నైవేద్య ఆత్మీయ సమ్మేళనానికి అర్చకులు వచ్చి విజయవంతం చేయాలని ధూప దీప నైవేద్య సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల మహదేవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా వచ్చిన ధూపదీప నైవేద్య అర్చకులు, పాత ధూపదీప నైవేద్య అర్చకులను ఒకటిగా చేసి అందరు ఆత్మీయంగా కలుసుకునేం దుకు ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొత్త వారందరూ తప్పకుండా వచ్చి సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ధూపదీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్ నాగ దక్షిణామూర్తి, రాష్ట్ర సంఘం నాయకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ సునీత, హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు వెంకటరమణచార్యులు, గౌరవ అధ్యక్షుడు సాంబయ్య, కోశాధికారి సాం బశివుడు, రాష్ట్ర సంఘం నాయకుడు నంది విజయ్ అర్చకులు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం



భూపాలపల్లి రూరల్: నిందితులను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

భూపాలపల్లి రూరల్: మండలంలోని రాంపూర్ క్రాస్ రోడ్ వద్ద సోమవారం గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు భూపాలపల్లి ఎక్సైజ్ ఎస్సై మాన్‌సింగ్ తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం .. రాంపూర్ క్రాస్ రోడ్ వద్ద రూట్ వాచ్ చేస్తుండా గొల్లబుద్దారం గ్రామానికి చెందిన వాంకుడోత్ రం జిత్ కుమార్, వాంకుడోత్ జగపతి నుంచి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గొల్లబుద్దారం నుంచి కిష్టాపూర్‌కు ఒకరు, రాంపూర్ గ్రామానికి ఒకరు ద్విచక్ర వాహనాల ద్వారా గుడుం బా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు రూట్ వాచ్‌చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే వారి వద్ద నుంచి రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ రఘుపతి, కానిస్టేబు ల్ ముజాఫర్, విష్ణువర్ధన్, తదితరులు ఉన్నారు.

చిట్యాల: మండలంలోని లక్ష్మీపూర్‌తండా గ్రామా నికి చెందిన నగావత్ లక్ష్మీ అనే మహిళ ఇంటి వద్ద గుడుంబాను తయారు చేస్తూ విక్రయిస్తుండగా సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీ పూర్ తండాలో ఉదయం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా గుడంబాను తయారుచేస్తూ విక్రయి స్తుండంతో పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆమె వద్ద ఉన్న 5లీటర్ల గుడంబాను స్వాధీనం చేసు కుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది రవి, నవీన్, లాల్‌సింగ్ ఉన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న ఎస్సై

వెంకటాపురం(ఎం): విద్యతోనే అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యమని బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవ స్థాపకుడు పులి దేవేందర్ అన్నారు. సామాజిక కార్యకర్త సంద బాబు జ్ఞాపకార్థం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, స్టేషనరీని వెంకటాపురం ఎస్సై తాజుద్దీన్ చేతుల మీదుగా విద్యార్థులకు సోమవారం అందిం చారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు కోసం ప్రతి నెల సభ్యులు తమకు తోచిన సహాయాన్ని అందిస్తున్నారన్నారు. భవిష్యత్‌లో నిరుపేద విద్యార్థుల కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ.. సామాజిక కార్యక్ర మాలు చేపట్టడమే కాకుండా నిరుపేద విద్యార్థులకు చేయూతనిస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు జనగాం బాబురావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెండ్యాల సలేం ద్రం, ఫౌండేషన్ సభ్యులు కాసుల రవికుమార్, పం తంగా భాస్కర్, మధు, రఘుపతి, సతీష్, రాకేష్, జనార్ధనచారి. సంతోష్, స్వరూప, శ్రీధర్, నాగేం దర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



మహదేవపూర్: వైద్యశిబిరంలో డాక్టర్ జగదీష్

ఏటూరునాగారం: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్క రూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉం దని ఏటూరునాగారం వెల్నెస్ సెంటర్ వైద్యా ధికారిణి చాముండేశ్వరీ అన్నారు. సోమవారం మం డల కేంద్రంలోని 2, 3వ వార్డులో సైడ్ కాల్వల్లో దోమల వ్యాప్తి నివారణకు పైరెథాయిడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించారు. అనంతరం డాక్టర్ చాముండేశ్వరీ మాట్లాడుతూ.. వానాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం పద్మ, ఆశవర్కర్లు మాధవి, శారద, స్వరూప పాల్గొన్నారు.

బొమ్మపూర్‌లో వైద్యశిబిరం

మహదేవపూర్: మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, డాక్టర్ సుస్మిత, డాక్టర్ జగదీష్, హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య, ఎన్‌ఎం సుశీల, ఆశవర్కర్లు స్వప్న, శైలజ, రాధిక, యశోద, తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్‌పై జాగ్రత్తగా ఉండాలి

వాజేడు: సికిల్ సెల్ అన్నీమియా వ్యాధి రాకుండా జాగ్రత్తగా ఉండాలని వాజేడు వైద్యాధికారి మహేం దర్ అన్నారు. జాతీయ సికిల్ సెల్ అన్నీమియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మొరుమూరు కాలనీ, పెద్ద గొల్లగూడెం గ్రామాల్లో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సికిల్ సెల్ అన్నీమియాపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో నిలువ ఉన్న నీటిలో టీమోపాస్ మందును చల్లారు. ఆయన వెంట కోటిరెడ్డి ఉన్నారు.



వాజేడు: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి



ఏటూరునాగారం: దోమల మందు పిచికారీ చేయిస్తున్న డాక్టర్ చాముండేశ్వరీ



వాజేడులో..

రక్తదాన శిబిరం



ధృవీకరణ పత్రం అందజేస్తున్న సంస్థ సభ్యులు

వెంకటాపురం(కె): మండలంలోని మరికాల గ్రామం లో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమ వారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా 15 యూనిట్ల రక్త దానం చేసి ఏటూరునాగారం సివిల్ ఆస్పత్రికి సంస్థ ఆధ్వర్యంలో పంపిం చారు. రక్తం ఇచ్చిన వారికి చేయూత స్వచ్ఛంద సంస్థ తరుపున ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసం సత్యవతి, బాల సాని శ్రీను, అశోక్, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సాయి, ప్రకాష్, సాయి తేజ, రాజు, విజయ్, మురళీ కృష్ణ, సర్వేశ్వరావు ఉన్నారు.